# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
## దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ

**పత్రికా ప్రకటన**

**ఏప్రిల్ 14, 2022**

**డీకేఎస్‌జడ్‌సీ సెక్రటేరియట్ సభ్యురాలు, దండకారణ్యం విప్లవ మహిళా ఉద్యమ ఆదర్శ నేత్రి**
**కామ్రేడ్ నర్మద (ఉప్పుగంటి నిర్మల)కు ఎర్రెర్ర జోహార్లు!**
**ఏప్రిల్ 25వ తేదీన కామ్రేడ్ నర్మద స్మృతిలో దండకారణ్య బంద్‌ను విజయవంతం చేయండి!**

1980 నుంచి 2022 వరకు 42 సంవత్సరాల పాటు విప్లవోద్యమంలో అంకితభావంతో కృషి చేసి, గడచిన నాలుగు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ, గడచిన రెండు సంవత్సరాల 10 నెలలుగా ముంబయ్‌లో బైకుల్లా జైలులో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటేరియట్ సభ్యురాలు, దండకారణ్య మహిళా ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ నర్మద అంతిమంగా ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 11.30 గంటలకు బాంద్రాలో ఒక ఆరోగ్య కేంద్రంలో అమరురాలయింది. కామ్రేడ్ నర్మదకు డీకేఎస్‌జడ్‌సీ వినమ్రంగా జోహార్లు తెలియజేస్తున్నది. ఆమె విప్లవ స్ఫూర్తిని అందుకోవలసిందిగానూ, ఆమె ఆదర్శాలను అందుకుని విప్లవ బాటలో దృఢంగా పని చేస్తూ పురోగమించవలసిందిగానూ యావత్తు పార్టీ కేడర్‌లకు, పీఎల్‌జీఏ బలగాలకు, విప్లవ ప్రజా కమిటీలు, సంఘాలు, విప్లవ ప్రజానీకానికి పిలుపునిస్తున్నది. ముంబయ్ ఆర్థర్ రోడ్డులో ఉన్న ఆమె జీవిత సహచరుడు కామ్రేడ్ కిరణ్ (రాణి సత్యనారాయణ)కు, ఆమెతో కలిసి పని చేసిన కామ్రేడ్స్‌కు, బంధువులు, మిత్రులకూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది. కామ్రేడ్ నర్మద స్మృతిలో విప్లవానికి ఆమె చేసిన దోహదాన్ని ఎత్తిపడుతూ ఏప్రిల్ 25వ తేదీన దండకారణ్య బంద్‌ను పాటించవలసిందిగా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రగతిశీల శక్తులకు పిలుపునిస్తున్నది.

కామ్రేడ్ నర్మద 1960లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రిష్ణా జిల్లా గన్నవరం ప్రాంతంలో కొండపావులూరు గ్రామంలో జన్మించింది. ఆమె తండ్రి కమమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరుడు. చిన్నతనం నుంచి కామ్రేడ్ నర్మదలో ప్రగతిశీల భావాలను కలిగించాడు. గ్రామంలో ఉన్న స్కూలులో 10వ తరగతి వరకు చదివింది. ఆ తరువాత 'విశారద'తో మొదలుకుని ఎంఏతో సమానమయిన 'సాహిత్యరత్న' వరకు దక్షిణ భారత హిందీ ప్రచార్ సభలో చదివింది. ఈ రకంగా అందిన హిందీ భాషా పరిజ్ఞానాన్ని విప్లవోద్యమ వివిధ అవసరాలకు వినియోగించింది. ఆమె తండ్రి ఆనాటి పార్టీ నాయకులతో సంబంధాలలో ఉండడం వల్ల సహజంగానే కామ్రేడ్ నిర్మల విప్లవోద్యమంతో ప్రభావితమయింది. 1980 నుంచి ఉద్యమంలో పూర్తి కాలం కార్యకర్తగా మారింది. ఆనాటి నుంచి ఆమె విప్లవ ప్రస్థానం ప్రారంభమయింది. గడచిన 42 సంవత్సరాలలో విప్లవోద్యమ ఎగుడు దిగుడులలో, మెలుపులు, మెలికలలో దృఢంగా నిలిచింది.

1983లో ఆనాటి భాకపా (మాలె) (పీపుల్స్‌వార్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక 'క్రాంతి', 'క్రాంతి' ప్రచురణల బాధ్యతలు నిర్వర్తిస్తున్న కామ్రేడ్ కిరణ్‌ను వివాహం చేసుకుంది. 1986-87 వరకు 'క్రాంతి' ప్రచురణల స్టాఫ్ సభ్యురాలిగా పని చేసింది. దండకారణ్యంలో అభివృద్ధి చెందుతున్న విప్లవోద్యమం దృష్ట్యా పార్టీ అక్కడ 'ప్రభాత్' పత్రికను ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం కామ్రేడ్ నర్మద పత్రిక సంపాదక మండలిలో 1988 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బయట వివిధ పట్టణాలలో ఉంటూ, ఆ తరువాత దండకారణ్యంకు వచ్చి, 1996 వరకు ఈ బాధ్యతను నెరవేర్చింది.

ప్రజలలో ప్రత్యక్షంగా ఉంటూ పని చేస్తానన్న బలమైన ప్రతిపాదనను పార్టీ ముందు పెట్టింది కామ్రేడ్ నర్మద. పార్టీ ఆమె ప్రతిపాదనను ఆమోదించి దండకారణ్యంలో గఢ్‌చిరోలి ప్రాంతానికి పంపించింది. ఆనాటి నుంచి దండకారణ్యంలో, ముఖ్యంగా గఢ్‌చిరోలిలో ప్రజలలో విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేసింది. కామ్రేడ్ నర్మద అక్కడి ప్రజలతో ఎంతగా కలిసిపోయిందంటే, గట్ట-భామ్రాగఢ్, పెరిమిలి ప్రాంతాలలో ప్రతి గ్రామం, ఇల్లు, వ్యక్తి తనకు సన్నిహితులే. ఆమె విప్లవ కార్యాచరణ గఢ్‌చిరోలి విప్లవోద్యమంలో విడదీయలేని భాగంగా మారింది. అంచెలంచెలుగా ఎదుగుతూ 2003లో జరిగిన డీకే స్పెషల్ జోనల్ ప్లీనంలో ప్రత్యామ్నాయ ఎస్‌జడ్‌సీ సభ్యురాలిగా ఎన్నికయింది. ఆ తరువాత పూర్తి కాల సభ్యురాలయింది. ఈ క్రమంలో క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంగఠన్ (కేఏఎంఎస్) జోనల్ అధ్యక్షురాలి బాధ్యతలు స్వీకరించింది. ఈ కర్తవ్యాలను నెరవేర్చే క్రమంలో, 'పీఎల్‌జీఏను పీఎల్‌ఏగా, గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధంగా

మార్చే లక్ష్యంతో దండకారణ్యం, బిహార్-జార్ఖండ్‌లను విముక్తి ప్రాంతాలుగా మార్చాల’న్న కేంద్ర కర్తవ్యాన్ని అమలు చేసేందుకు గఢ్‌చిరోలిలో గెరిల్లా బేసుల నిర్మాణానికి విశేష కృషి చేసింది. నాటి గఢ్‌చిరోలి డివిజన్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ వికాస్‌తో కలిసి 2005 నుంచి గట్ట-భామ్రాగఢ్ ప్రాంతంలో వర్గ విశ్లేషణ చేసి విప్లవ ప్రజా కమిటీల నిర్మాణంపై కేంద్రీకరించింది.

దండకారణ్యంలో విప్లవ మహిళా ఉద్యమాన్ని, ప్రజల రాజ్యాధికారాన్ని బలోపేతం చేయడం మాత్రమే కాకుండా ఎస్‌జడ్‌సీఎంగా, కేఏఎంఎస్ అధ్యక్షురాలిగా కామ్రేడ్ నర్మద ఈ సంఘాలలో మహిళల నాయకత్వ పాత్రను పెంపొందించేందుకు అవిరామ కృషి చేసింది. ముఖ్యంగా గఢ్‌చిరోలి డివిజన్‌లో రాజ్యాధికార జనతన సర్కార్‌ల అంగాల అభివృద్ధి కోసం ఆమె అపారమైన దోహదం చేసింది. 2006లో గఢ్‌చిరోలి ఉద్యమం దక్షిణ, ఉత్తర డివిజన్‌లుగా అభివృద్ధి చెందినప్పుడు కామ్రేడ్ నర్మద దక్షిణ గఢ్‌చిరోలి డివిజన్ బాధ్యతను చేపట్టగా అమరుడు కామ్రేడ్ శ్రీకాంత్ ఉత్తర గఢ్‌చిరోలి డివిజన్ బాధ్యతను చేపట్టాడు. వీరిద్దరు ఈ ప్రాంతాన్ని సబ్ జోనల్ బ్యూరోగా పెంపొందించేందుకు ఎంతగానో కృషి చేశారు. ఈ క్రమంలో పీఎల్‌జీఏ, జనతన సర్కార్‌లు బాగా అభివృద్ధి చెందాయి. ఉద్యమంలో మంచి విజయం లభ్యమయింది. భర్తీ పెరిగింది.

కేఏఎంఎస్ అధ్యక్షురాలిగా కామ్రేడ్ నర్మద సభలు, మహాసభలు, నిర్వహించడంలో, మహిళల విప్లవ చైతన్యాన్ని పెంపొందించడంలో గణనీయంగా దోహదం చేసింది. పురుషాధిపత్య సమాజంలో పితృస్వామిక భావజాలాన్ని అంతం చేయడంలో అపారమైన కృషి చేసింది. మహిళా కామ్రేడ్స్ సమస్యలను అధ్యయనం చేసేందుకు నిరంతరం కృషి చేస్తూ వాటిని ఎస్‌జడ్‌సీలో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకునేందుకు దోహదం చేసింది. 2009లో దండకారణ్యం ముప్పై సంవత్సరాల విప్లవ మహిళా ఉద్యమ చరిత్రను నిక్షిప్తం చేయడంలో భాగమయింది. ఈ పుస్తకాన్ని సంక్షిప్తంగా అనువదించింది కూడా. దండకారణ్యం ప్రజా సంఘాల సబ్ కమిటీలో కామ్రేడ్ నర్మద సభ్యురాలు. విప్లవ ప్రజా సంఘాల ప్రణాళికలలో సమయబద్ధంగా అవసరమైన మార్పులు చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించింది.

‘ప్రభాత్’ ప్రచురణా అనుభవంతో 1996లో తెలుగు, హిందీలలో ప్రారంభమయిన కేఏఎంఎస్ అధికార పత్రిక ‘సంఘర్ష్‌రత్ మహిళ’ను నడపడంలో ఆదర్శనీయమైన పాత్ర వహించింది. అదే విధంగా 2001 నుంచి స్థానిక కోయ భాషలో గఢ్‌చిరోలి డివిజన్ పత్రిక ‘పొదుదు’ (సూర్యుడు)ను ప్రచురించడం ప్రారంభించి 2018 వరకు 25 సంచికలు తీసుకువచ్చింది. ఈ పత్రికలో ప్రతి అక్షరం అభివృద్ధిలోనూ ఆమె ముద్ర ఉన్నది.

ఉద్యమంలో ప్రతి మలుపు, మార్పు, అభివృద్ధి పరిస్థితి, ప్రజా పోరాటాలు, ప్రజల చైతన్యం నిక్షిప్తం చేయడంలో కామ్రేడ్ నర్మద ఆదర్శనీయంగా ఉన్నది. 2009లో బెంగాలీ ప్రజల జీవన పరిస్థితుల గురించి, 2012లో పెసా, గ్రామసభ (లేఖామేండా) పని విధానాలను అధ్యయనం చేసి ఎస్‌జడ్‌సీకి రిపోర్ట్ సమర్పించింది. గట్ట-భామ్రాగఢ్ ప్రాంతాలలో, ముఖ్యంగా జారేవాడ, గొర్‌గుట్ట పంచాయితీలలో ఏసీ, డీవీసీ సభ్యులతో కలిసి 2015-2016లలో వర్గ విశ్లేషణ చేసి రిపోర్ట్ రూపొందించింది. అన్ని డివిజన్‌ల నుంచి ఈ రకమైన రిపోర్ట్‌లను అందుకున్న ఎస్‌జడ్‌సీ వాటిపై ఆధారపడి డీకేలో మారుతున్న పరిస్థితుల ప్రకారం నూతన ఎత్తుగడలను రూపొందించింది.

2011 అక్టోబర్‌లో జరిగిన స్పెషల్ జోన్ నాలుగో మహాసభ మొదటి ప్లీనం దండకారణ్యం ఉద్యమం కష్టకాలంలో ఉన్నదని అంచనా వేసింది. ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు పార్టీ బోల్షివీకరణ క్యాంపెయిన్‌ను చేపట్టింది. పశ్చిమ సబ్ జోనల్ బ్యూరోలో ఈ క్యాంపెయిన్‌ను నిర్వహించేందుకు కామ్రేడ్ నర్మద తన పాత్రను గొప్పగా నిర్వహించింది.

2013-2014లోల గఢ్‌చిరోలి ఉద్యమానికి తీవ్రమైన నష్టం జరిగింది. గోవింద్‌గాంతో మొదలుకుని రామన్-మేంఢ్రి వరకు వివిధ ఎదురుకాల్పుల సంఘటనలలో 29 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. గఢ్‌చిరోలి డివిజన్ ఇక ముగిసిపోయిందని శత్రువు ప్రచారం చేసాడు. కామ్రేడ్ నర్మద దీనిని సవాలుగా స్వీకరించి, పార్టీ రూపొందించిన నూతన ఎత్తుగడలను అమలు చేసి, వెదురు కార్మికుల పోరాట సమితులను అభివృద్ధి చేసేందుకు, చట్టపర పోరాటాలలో ప్రజలను సమీకరించేందుకు అవిరామంగా కృషి చేసింది.

2015లో ఉద్యమ కష్ట కాలంలో కామ్రేడ్ నర్మద ఎస్‌జడ్‌సీ సెక్రటేరియట్ సభ్యురాలిగా ఎన్నికయింది. 2014 నుంచి 2017 వరకు వివిధ సైనిక చర్యలలో పాల్గొంది, విజయవంతమైన, పాక్షికంగా విజయవంతమైన టీసీఓసీకి నేతృత్వం వహించింది.

గఢ్‌చిరోలి డివిజన్ ప్రజలు పెసా ప్రకారం గ్రామసభ అధికారాల కోసం చట్టపర పోరాటం చేయసాగినప్పుడు, పార్టీ తరఫున కామ్రేడ్ నర్మద వారికి పూర్తి మద్దతును అందించింది. విద్యార్థులు, యువతపై కేంద్రీకరించి వారిని సమీకరించేందుకు కృషి చేసింది. సూర్జాగఢ్, దమ్‌కోడీవాహీ గనుల పరిరక్షణకు, విస్థాపనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించింది.

2013లో ఉద్యమం నష్టాలను అధిగమించి పురోగమిస్తున్న సమయంలో 2018 ఏప్రిల్ 22వ తేదీన కస్సనూరు ఎదురుకాల్పులలో 40 మంది కామ్రేడ్స్ అమరులై అసాధారణమైన నష్టం జరిగింది. అప్పటికి కామ్రేడ్ నర్మద ఆరోగ్యం క్షీణించసాగింది. కానీ దీనిని ఏ మాత్రం ఖాతరు చేయకుండా, నష్టాలను అధిగమించి ఉద్యమాన్ని పురోగమింపజేసేందుకు కేడర్‌లు, ప్రజలతో కలిసి పథకం రూపొందించింది.

కామ్రేడ్ నర్మద రచయిత, కవి, కథకురాలు. దండకారణ్య రచయితలలో ఆమె ఒకరు. విప్లవోద్యమంలో వాస్తవంగా బాధ్యతలలో ఉండడం వల్ల సాహిత్య సృజనకు ఎక్కువ సమయం వెచ్చించలేకపోయింది. అయితే గ్రామస్తుల జీవితం గురించి, ముఖ్యంగా విప్లవోద్యమంలో ఆదివాసీ మహిళలు, బాలల దోహదం గురించి, వారి సమస్యల గురించి కథలు, వ్యాసాలు, కవితలు రాసింది.

2018 ఆగస్టులో కామ్రేడ్ నర్మదను చికిత్స కోసం హైదరాబాదుకు పంపించింది పార్టీ. ఈ కాలంలో ఆమె, ఆమె జీవిత సహచరుడు కామ్రేడ్ కిరణ్ (రాణి సత్యనారాయణ)లను తెలంగాణా ఎస్ఐబీ, మహారాష్ట్ర పోలీసులు 2019 జూన్ 11వ తేదీన అరెస్టు చేశారు. వారిపై 65 కేసులుపెట్టి ముంబయ్‌లో బైకుల్లా జైలుకు పంపించారు. కోరోనా పేరుతో ఆమెకు అవసరమైన చికిత్సను అందించలేదు. స్తన క్యాన్సర్ క్రమంగా ఇతర అంగాలకు వ్యాపించింది. ఇటువంటి మరణాంతక వ్యాధి ఉన్నప్పటికీ కామ్రేడ్ నర్మద చివరి వరకు ఇతర ఖైదీలకు ప్రేరణదాయకంగా, స్ఫూర్తిదాయకంగా ఉన్నది. తనకు పంపించిన పుస్తకాలు చదివింది.

వైద్యుల రిపోర్ట్‌ల ఆధారంగా హైకోర్టు 2021 సెప్టెంబరులో ఆమెను చికిత్సకు మించిపోయిన రోగులను ఉంచే ఆరోగ్య కేంద్రంలో ఉంచాలని ఆదేశించింది. అయితే అత్యంత ఆలస్యంగానే బాంద్రాలో ఉన్న అటువంటి ఒక కేంద్రానికి ఆమెను పంపించారు. అక్కడే ఏప్రిల్ 9వ తేదీన కామ్రేడ్ నర్మద అమరురాలయింది. కోర్టు ఆదేశం ఉన్నప్పటికీ క్రూరులైన పోలీసు అధికారులు కామ్రేడ్ కిరణ్‌కు తన జీవిత సహచరిని ఆఖరుసారి చూసుకునే అవకాశం ఇవ్వలేదు. ఆమె మరణించిన గంట తరువాత ఆయనను అక్కడకు తీసుకువెళ్లారు. హిందుత్వ ఫాసిస్టు ప్రభుత్వ, రాజ్య ఈ క్రూర వైఖరిని తీవ్రంగా ఖండించవలసిందిగా మేం ప్రజాస్వామికవాదులకు, మానవ హక్కుల సంఘాలకు పిలుపునిస్తున్నాం.

కామ్రేడ్ నర్మద ఆదర్శనీయమైన విప్లవ జీవితం పీడిత ప్రజలకు, ముఖ్యంగా పీడిత మహిళలకు వేకువ తారగా విప్లవ బాటను చూపిస్తుంది. ఆమె బోల్షివిక్కు స్ఫూర్తిని అందుకుని, ఆమె విప్లవ జీవితంలో పాటించిన ఆదర్శాలను, ఉన్నత కమ్యూనిస్టు విలువలనూ అమలు చేస్తూ చివరి వరకు వర్గ పోరాటంలో, ప్రజా యుద్ధంగా దృఢంగా నిలిచి ఉందాం. ఇదే ఆమెకు సరైన నివాళి అవుతుంది.

ఆదర్శ విప్లవ మహిళా నేత్రి కామ్రేడ్ నర్మద స్మృతిలో ఏప్రిల్ 25వ తేదీన దండకారణ్యం బంద్‌ను పాటించవలసిందిగా మా పార్టీ యావత్తు ప్రజలకు, ప్రజాస్వామికవాదులకూ పిలుపునిస్తున్నది.

(signature)

**వికల్ప్**

**అధికార ప్రతినిధి**

**దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**